షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 30 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-




## ఎన్నికల ఫలితాలు ఓ సవాల్

- ఐక్యంగా పార్టీని బలోపేతం చేయాలి: ఖర్గే దిశానిర్దేశం
- పార్టీ బలంగా ఉంటేనే వ్యక్తులు బలంగా ఉంటారు
- సంస్థాగతంగా కింది స్థాయి నుంచి పార్టీని బలపోతం చేయాలి
- జాతీయ సమస్యలే కాకుండా, రాష్ట్ర స్థాయి సమస్యలను కూడా ఎజెండా తీసుకుని పార్టీ పోరాటం సాగించాలి
- ఎన్నికలకు ఏడాదికి ముందే సన్నాహాలు చేసుకోవాలి
- విజయాలకు నూతన పద్ధతులను అవలభించాయి

## అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో

# తొలి ప్రాధాన్యం

- ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని
- దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలి
- తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



నిజామాబాద్

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించు కోవాలని అధికారులను ఆదేశించారు. - మిగతా3లో



# సంక్రాంతికి రైతు భరోసా

- రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన
- కేసీఆర్ 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకి ఇవ్వలేదు
- వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తాం
- వచ్చే మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్
- మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేస్తామని వెల్లడి

నిజామాబాద్

రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. నిజామాబాద్ సమీపంలోని రాంరెడ్డి గార్డెన్‌లో ఈరోజు (శుక్రవారం) నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... సంక్రాంతికి ఎకరాకు 7 వేల చొప్పున రైతు భరోసా - మిగతా3లో

## గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితమే



- నేడు రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం
- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ. మహేష్ కుమార్ గౌడ్
- అనుబంధ సంఘాల చైర్మన్ లలో చాలా మంది కార్పొరేషన్ చైర్మన్ లుగా చేసాము
- సేవాదల్, ఆర్.జి.పీఆర్.ఎస్ లు రాహుల్ గాంధీకి చాలా ఇష్టం
- ఇది రాజీవ్ గాంధీకి గ్రామ పంచాయితీలు అంటే ఇష్టం..

## సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదు

- గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆరోపణ
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ సంచలన ఆరోపణలు
- గతంలో గురుకులాల కార్యదర్శిగా పని చేశారన్న కొండా సురేఖ
- ఏదో తప్పు చేసినందువల్లే పదేపదే జైలుకు పోతానని కేటీఆర్ అంటున్నారని వ్యాఖ్య



## లగచర్ల భూసేకరణ రద్దు




- తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..
- భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్టు నోటిఫికేషన్ విడుదల
- గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన

హైదరాబాద్

రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. లగచర్ల భూసేకరణ రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. వికారాబాద్ జిల్లా లగచర్ల భూ వివాదంలో గిరిజనుల ఆందోళనకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ మేరకు భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అసలేం జరిగిందంటే.. లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటును - మిగతా3లో



## 'ఆప్'తో పొత్తుకు నో

- ఒంటరి పోరుకు కాంగ్రెస్ నిర్ణయం
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- ఏ పార్టీతోనూ పొత్తులుండవని స్పష్టం
- ఎన్నికల అనంతరమే ముఖ్యమంత్రి ఎవరనే దానిపై కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నిర్ణయం

## మెట్ పల్లి లో శేఖర్ కె 24 రామగిరి కార్తీక్

# 95 న్యూస్‌ల నకిలీ విలేకరులు అరెస్టు

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి
నవంబరు 29



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు నకిలీ విలేకరులను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక మెట్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 24 న మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన చౌడారపు వెంకట్ రమణ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా మెట్ పల్లి పట్టణంలో కిరాణ షాపు నిర్వహిస్తున్నాడు. తన ఇంటికి సాతారం వెళ్తున్న క్రమంలో కొంత కిరాణ సామానులు కారులో తీసుకు వెళ్తుండగా వేం పేట్ శివారులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద తన వెనుక నుండి వచ్చిన కారు లోని వ్యక్తి వెంకటరమణ కారును ఆపి నకిలీ సామాను లను తీసుకువెళ్తున్నావని నేను శేఖర్ (35) %ఖ% 24 యూ ట్యూబ్ ఛానల్ రిపోర్టరు ను అని బెదిరించి మరొక రిపోర్టరు రామగిరి కార్తీక్ (34) 95 న్యూస్ యూ ట్యూబ్ ఛానల్ రిపోర్టర్ ను అని పిలిపించుకొని వెంకటరమణను బెదిరించి తన వద్ద సెల్ ఫోన్ లాక్కొని అందులో నుండి ఫోన్ పే ద్వారా 4000 రూపాయలను శేఖర్ అకౌంట్ కు ట్రాన్స్ ఫర్ చేసుకుని వెంకటరమణను వదిలివేయడం తో వెంకటరమణ మెట్ పల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చి వీరిద్దరిపై ఫిర్యాదు చేయగా అప్పటి నుండి పరారీలో ఉన్న ఇద్దరు విలేకరులు మెట్ పల్లి లోని ఒక పెట్రోల్ పంపు వద్ద ఉన్నారన్న పక్కా సమాచారంతో వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కారు,ఒక బైకు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని సీఐ అనుముల నిరంజన్ రెడ్డి తెలిపారు.



# మిడ్ డే మీల్స్ కు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయండి

**-రావికంటి పవన్ కుమార్ గంగుల రణధీర్**
**తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్**




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 29:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏర్పాట్ల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ మరియు టీఆర్టీఎఫ్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ గంగుల రణధీర్ ఒక సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన పథకంలో భాగస్వాములు చేయడం వల్ల బోధనకు ఆటంకం ఏర్పడి విద్య నాణ్యత దెబ్బతింటుందని టీఆర్టీఎఫ్ నాయకులు అభిప్రాయపడ్డారు. బహిరంగ మార్కెట్లో నిత్యావసరాల ధరలకు, ప్రభుత్వం చెల్లిస్తున్న మధ్యాహ్న భోజన ధరలకు పొంతన లేకపోవడం వలన ఏజెన్సీలు భోజన తయారీలో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా స్థాయి నుండి మండల మరియు పాఠశాల స్థాయి వరకు మధ్యాహ్న భోజనం కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పవన్ కుమార్ రణధీర్ లు నిన్న కోరుట్ల లో జరిగిన ఒక సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన చేస్తున్న ఈ సందర్భంలో ఈ మంచి నిర్ణయం తీసుకొని విద్యార్థులకు మరియు భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం న్యాయం చేయాలని పవన్ కుమార్ మరియు రణధీర్ లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, విజయానందరావు, తూడూరి సతీష్ గౌడ్, కోరుట్ల రాజకుమార్, మంచి కట్ల లక్ష్మీకాంతం, సిరాజ్, సమీయుద్దీన్, జి భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు రైతుల పండుగ

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి నవంబర్ 29** ప్రజాపాలన విజయోత్సవం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెన్నంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెన్నంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మారుపాక తిరుపతి మాట్లాడుతూ ధాన్యం ఉత్పత్తిలో దేశంలో ప్రథమ స్థానం మన తెలంగాణ నిలిచిందన్నారు. వరి సాగు చేసిన రైతు ల ఖాతాల్లో సన్నాలకు 500 రూపాయల బోనస్ పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. కౌలు రైతులకు పంట పండించే ప్రతి రైతుకు లాభం చేకూర్చే పథకం అని అన్నారు. గత ప్రభుత్వం రైతు




బంధు ఇచ్చి వ్యవసాయం చెయ్యని వారే ఎక్కువ లాభ పడ్డారు అని అన్నారు. ఒక్క ఎకరానికి సుమారు 25 నుండి 30 క్వింటాలు వరి ధాన్యం పండుతుంది అంటే క్వింటాలుకు 500 లెక్కన చూస్తే 12500 నుంచి 15000 వస్తున్నాయి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల భాధలు తెలిసిన వాడు అతనికి మరియు కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు సింగర్ విండో డైరెక్టర్ సారబుట్ల రాజిరెడ్డి, కంది తిరుపతి రెడ్డి, దొండపాటి రామిరెడ్డి, సారా బుడ్ల లింగారెడ్డి గడ్డం అబ్బయ్య కొంపెల్లి తిరుపతి రెడ్డి మొలుగురి ఐలయ్య బండి రమేష్ కొర్మి రమణ వీసా నరసయ్య కొట్టే భాస్కర్ రెడ్డి సి ఓ మల్లారెడ్డి, కొంపెల్లి సమ్మిరెడ్డి ఇజిరి రాజయ్య రైతుల పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిన కాంగ్రెస్

**.... బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్**

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబర్ 29:** మోసపూరితమైన అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిందని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తలపెట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహక సమావేశాన్ని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం సాయిబాబా గుడి సమీపంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సన్నాహక సమావేశానికి రచ్చ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అదే విధంగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బైక్ ర్యాలీని తలపెడుతున్నట్లు పేర్కొన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లోని 6 గ్యారెంటీ లను వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు.

రైతాంగానికి కేంద్రం నుండి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు తప్ప రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నుండి రైతుకు ఎలాంటి మేలు జరగకపోవడం బాధాకరమన్నారు.

2 లక్షల చొప్పున రైతు రుణమాఫీ విషయంలో 30 శాతం మేర కూడా రుణమాఫీ కాకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాలను ప్రజలు తిరస్కరించారని అన్నారు . తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారిందని తీవ్రంగా విమర్శించారు. బిజెపి ప్రజలకు చెప్పిందే చేస్తుందని చేసేదే చెప్తుందని నిరూపితమైందని రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ



జనతా పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన నాయకులు సందీప్ శ్రీకాంత్ కిషోర్ అమరేందర్ నరసింహా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ -14 ఫుట్ బాల్ ఎంపికలో ఉత్సాహంగా పాల్గొన్న బాలబాలికలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 29:** ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ -14 ఫుట్ బాల్ బాల బాలికల ఎంపిక ప్రక్రియ శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రీడాకారులు సుమారు 180 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాలల క్రీడల కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ ఫుట్బాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడసంతుల మధుసూదన్ ఆలేరు ఎంఈఓ లక్ష్మి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య మాదాను జోసెఫ్ తునికి చంద్రశేఖర్ రీటా వసంత కుమారి భావన భాస్కర్ మల్లేష్ మధు నాగరాజు సంపత్ నాగలక్ష్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు ... బిజెపి




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 29:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బిజెపి పార్టీ చేస్తున్న కార్యక్రమాలను అడ్డుకునేందుకు అక్రమంగా బిజెపి నాయకులను అరెస్టు చేస్తే భయపడేది లేదని బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నంద గంగేష్ లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు అదే విధంగా కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మృతి చెందిన విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా శుక్రవారం హైదరాబాద్ లోని దామోదరం సంక్షేమ భవన్ మాసబ్ ట్యాంక్ వద్ద బిజెపి పార్టీ తలపెట్టిన ధర్నాను అడ్డుకోవడానికి పోలీసులు శుక్రవారం తెల్లవారు జామున ఆలేరు మండలంలోని బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచారని ఎద్దేవా చేశారు. రైతులు మహిళలు నిరుద్యోగులు విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను పక్కదోవ పట్టించేందుకే హైడ్రా అంటూ మూసీ సుందరీకరణ అంటూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. హామీలు అమలు చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల పట్టణ అధ్యక్షులతో పాటు జిల్లా నాయకులు కామిటీకారి కృష్ణ బందెల సుభాష్ తునికి దశరథ ఐడియా శ్రీనివాస్ మండల నాయకులు వడ్డే మాన్ నరేందర్ సందీప్ వడ్డేపల్లి కిషన్ ఎగ్గిడి సంపత్ తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.


## పేద ప్రజలకు వరం సీఎం సహాయ నిధి- కల్వకుంట్ల సుజిత్ రావు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 29:** నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని టీ పీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. శుక్రవారం మెట్ పల్లి లోని వారి నివాసంలో సీఎంసహాయ నిధి చెక్కులను 12 మంది లబ్ధిదారులకు 6,25,478 లక్షల రూపాయల విలువ గల చెక్కులను టీ పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు లబ్ధిదారులకు అందచేశారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా కల్లెడ గంగాధర్, ఎండి జాఫర్ ,బైండ్ల శ్రీకాంత్,మొగిలి రాజేందర్,నిమ్మల రాజు తదితరులు ఉన్నారు.



## 68 వ ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి యూ-14 హాకీ టోర్నమెంట్ కు మాటూరి అవిఘ్న ఎంపిక

**హర్షం వ్యక్తం చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులు..**



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి నవంబరు 29:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో ఈనెల 29 నుండి ఆగస్టు 01 వరకు జరగబోయే బాయ్స్ అండ్ గర్ల్స్,68 వ ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి అండర్-14 హాకీ టోర్నమెంట్ కు సీనియర్ హాకీ క్రీడాకారులు మాటూరు రాజేష్ ప్రధమ కుమార్తె హుజురాబాద్ పట్టణ కేంద్రంలో మాంటెస్సోరి స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న మాటూరి అవిఘ్న ఎంపిక అయింది.. తన ఎంపిక పట్ల బండ శ్రీనివాస్ కొలిపాక శ్రీనివాస్ తోట రాజేంద్ర ప్రసాద్ చింత శ్రీనివాస్ గుడ్డేలుగుల సమ్మయ్య, భూసారపు శంకర్ వేముల రవికుమార్ శ్యామ్ భీమగొని సురేష్ గణిశెట్టి ఉమా మహేశ్వర్, ,టీ శ్రీనివాస్, సజ్జు తాళ్లపెల్లి శ్రీనివాస్ బోడిగే తిరుపతి కుమార్ నిమ్మటూరి సాయికృష్ణ ,వేణు,రమేష ,వినయ్ రాజేష్ ప్రదీప్ విక్రమ్ సాంబ,పరబ్రహ్మం సీనియర్ క్రీడాకారులందరూ మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## వీరభద్ర స్వామి మెట్ల మార్గం శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి నవంబరు 29:** మాస శివరాత్రి సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం భీమ దేవరపల్లి మండలం కొత్త కొండ వీరభద్రస్వామి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్త కొండ లో కొండ పైన ఉన్న పురాతన వీరభద్ర స్వామి ఆలయానికి 10 లక్షల రూపాయలతో మెట్ల మార్గానికి శంఖు స్థాపన చేశారు, అనంతరం కొత్త కొండ లో నూతన పల్లె దవాఖాన ను ప్రారంభించారు

## మొబైల్ బిల్లు బకాయి పై షార్జా ఏర్ పోర్ట్ లో అరెస్టు

**- సిమ్ కార్డు కేసులో ఇరుక్కున్న గల్ఫ్ కార్మికుడు**
**- గల్ఫ్ జైలు నుంచి విడుదల చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి**
**- ఉచిత న్యాయ సహాయం కోసం అడ్వకేట్ ను నియమించాలని విజ్ఞప్తి**




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 29:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచెర్ల గ్రామానికి చెందిన సుంకరి శ్రీధర్ ఈనెల 17 న హైదరాబాద్ కు వచ్చే క్రమంలో దుబాయ్ దేశంలోని షార్జా ఎయిర్ పోర్ట్ లో ఇమ్మిగ్రేషన్ పోలీసులు అరెస్టు చేశారు ప్రభుత్వం ద్వారా అడ్వకేట్ ను నియమించి శ్రీధర్ కు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) కల్పించాలని అతని తల్లి ప్రమీల సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె శుక్రవారం హైదరాబాద్ బేగంపేట మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో దరఖాస్తు చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీం రెడ్డి, గల్ఫ్ జెఏసి నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు ఉన్నారు. శ్రీధర్ పేరుపై ఉన్న పాత మొబైల్ ఫోన్ సిమ్ కార్డును ఎవరో దుర్వినియోగం చేసి 12,850 దిర్హంలు (రూ. 3 లక్షలు) బిల్ చేయడం వలన ఇబ్బంది తలెత్తిందని అతని తల్లి ప్రమీల వాపోయారు. అమాయకుడైన తన కుమారున్ని షార్జా జైలు నుంచి విడిపించి ఇండియాకు తెప్పించాలని ఆమె సీఎం కు విజ్ఞప్తి చేశారు.

## చిగురుమామిడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 29:** చిగురు మామిడి మండలంలోని నవాబ్ పేట గ్రామంలో 20 లక్షల రూపాయల తో నిర్మించిన నూతన పంచాయతీ రాజ్ భవనాన్ని,నవాబ్ పేట గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన రజక నూతన భవనాన్ని, 10 లక్షలతో నిర్మించిన యాదవ సంఘ నూతన భవనాన్ని,చిగురు మామిడి మండలం ముదిమానిక్యం లో 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని,చిగురు మామిడి మండల కేంద్రంలో శుక్రవారం సభలో భాగంగా అంగన్ వాడి %ఉ% ప్రి ప్రైమరి స్కూల్ పిల్లలకు యూనిఫాం పంపిణీ చిగురు మామిడి -2 కు 12 లక్షలతో అంగన్ వాడి నూతన భవనానికి శంఖు స్థాపన, బాల్య వివాహ ముక్త భారత్ పోస్టర్ గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాన్ని కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి నిర్వహించారు

## మృతురాలి కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి తల్లి పూలపెల్లి రాజ మల్లమ్మ శుక్రవారం మరణించారు . విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతురాలికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని లక్ష్మయ్య బాలెంల సైదులు బాలెంల విద్యాసాగర్, మారిశెట్టి మల్లేష్ మందుల వెంకటేష్ మేకల పవన్ పొలెపాక ఉపేందర్,బాలెంల జీవన్, ఊడుగు మల్లేష్ హరికృష్ణ, సన్ని,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అడ్డ గూడూరు మండల అధ్యక్షుడిగా - సూరారం రాజు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా సూరారం రాజు నియమితులయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ యుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగిందని అన్నారు. అధికార ప్రతినిధిగా పనుమటి సతీష్ ప్రధాన కార్యదర్శిగా బాలెంల నరేష్ ఉపాధ్యక్షులుగా జానీ కార్యదర్శి గా రాకేష్ లోనే ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్ల చంద్ర స్వామి బోడ యాదగిరి గూడెపు బాలకృష్ణ,దర్శనాల సతీష్, బాలెంల మహేందర్, నిర్మల వెంకటేశ్వర్లు, మందుల వెంకటేష్, గూడెపు హరికృష్ణ, ముక్కెర్ల సైదులు, సూరన్న నవీన్, జీవన్, సునీల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## పెబ్బేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులుగా కేఎం భాషా



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 29:** పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు.

మండల అధ్యక్షులుగా కేఎం భాషా ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి గంగాధర్,ప్రచార కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి,కోశాధికారి భాస్కర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఆనంద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కేఎం భాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి ల సేవలు మరువలేనివని ,మనిషి ప్రాణాపాయస్థితిలో ఉన్నప్పుడు, మొదట ప్రధమ చికిత్స చేసి ప్రాణాన్ని కాపాడే వ్యక్తులు ఆర్ఎంపీ లు అని అన్నారు.గ్రామీణ వైద్యులకు ప్రత్యేకమైన శిక్షణా తరగతులు నిర్వహించి వారికి ప్రభుత్వ పరంగా ప్రత్యేక గుర్తింపుగా సర్టిఫికెట్స్ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన జడ్పి హెచ్ ఎస్ సూరారం విద్యార్థులు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి నవంబరు 29:** జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన జడ్పి హెచ్ఎస్ సూరారం విద్యార్థులు ఈనెల 21 వ తేదీన మహాదేవ్ పూర్ లో జరిగిన మండల లెవెల్ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జెడ్పిహెచ్ఎస్ సూరారం కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు మొదటి స్థానంలో రావడం విధితమే, అన్ని మండలాల్లో ఎంపిక అయిన విద్యార్థిని విద్యార్థులతో ఇదే విభాగంలో జిల్లా స్థాయిలో 28 వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్టులో సెలెక్ట్ అయి రాష్ట్ర స్థాయిలో ఎంపికై సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి అభినందిస్తూ.. ఇటువంటి సైన్స్ కార్యక్రమాలను విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొంటూ మూఢ నమ్మకాలను విడనాడి విలువైన జీవితం గడపడానికి ఇటువంటి సైన్స్ కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని విద్యార్థులకు వివరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రయ్య జడ్పీ హెచ్ ఎస్ సూరారం బోధన బోధనేతర సిబ్బంది తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ గల్ఫ్ బాధితులకు

# కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలి

జువ్వాడి కృష్ణారావు డిమాండ్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబర్ 29:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గల్ఫ్ బాధిత కుటుంబానికి కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రాంతం నుండి గల్ఫ్ పోవలసిన అవసరం ప్రజలకు ఉండదని నమ్మబలికి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మించి ప్రజలను మోసం చేశాడని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా ఉత్తర తెలంగాణ నుంచి అత్యధికంగా గల్ఫ్ దేశాలకు ప్రజలు వలస వెళ్లారని దీన్ని దృష్టిలో ఉంచుకొని గల్ఫ్ పాలసీ తీసుకొస్తామని ఆనాడు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ విషయం ప్రజలందరికీ తెలుసు అని కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం లో అత్యధికంగా వివిధ గల్ఫ్ దేశాల్లో మరణించగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారిక ఉత్తరం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాధితుల సమస్యను తెలియజేశామని దీంతో స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాధితులు అందరికీ న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కోరుట్ల నియోజకవర్గంలో మరణించిన గల్ఫ్ బాధిత కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రే షియా మంజూరు చేశారని జువ్వాడి కృష్ణారావు అన్నారు

స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గల్ఫ్ బాధితుల గురించి ఏనాడూ పట్టించుకోలేదని గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండ్రీ కొడుకులు అధికారాన్ని అనుభవించి ప్రజలను మోసం చేశారని అన్నారు గల్ఫ్ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ నాయకులు 2014 నుండి అధికారం అనుభవించిన పది సంవత్సరాల్లో మరణించిన కుటుంబాల ఇళ్లకు వెళ్లి ప్రతి కుటుంబానికి కల్వకుంట్ల సంజయ్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు క్షమాపణ చెప్పాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు

ఈ సందర్భంగా గల్ఫ్ లో మరణించిన మొహ్మద్ నబి కుటుంబానికి ఎక్స్ గ్రే షియా పత్రాలను అందజేశారు

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కౌన్సిలర్ సంగ లింగం పోతుగంటి శంకర్ గౌడ్ చేపూరి కృష్ణారెడ్డి అభి పడాల లచ్చయ్య సదుల వెంకటస్వామి నల్ల రామరాజ్ ఎంబేరి సత్యనారాయణ చల్ల పురుషోత్తం చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్ దశరథం పల్లపు అశోక్ బొల్లె అక్షయ్ తొట్ల మహేష్ బుస రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో రైతే రాజు...

రైతు పండుగను విజయవంతం చేద్దాం....

మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 29:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నేడు జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభను ఉమ్మడి పెబ్బేరు మండలం నుంచి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని,ఇట్టి బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని రైతు పండుగ సదస్సు బహిరంగ సభకు ఉమ్మడి పెబ్బేరు మండలం నుంచి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్కే శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు,
మాజీ ప్రజా ప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సర కాలం లోనే ఆరు గ్యారెంటీ ల అమలుతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని,ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు,10 లక్షల ఆరోగ్య భీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,500 కి గ్యాస్ సిలిండర్,రెండు లక్షల రుణ మాఫీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు



స్వేచ్ఛగా అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్రెటరేట్ లో పనులు చేసుకొనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వీలు కల్పించిందన్నారు.ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని ద్వారా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎంత నిజాయితీగా, స్వేచ్ఛా యుత వాతావరణంలో జరుపుకుంటున్నామో ప్రజలకు తెలియ జేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,దయాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,సురేందర్ గౌడ్, కావాలి గోవిందు నాయుడు.బూరమోని రాములు యాదవ్,గంధం రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతె రాములు, నరసింహనాయుడు, బీరం రాజశేఖర్ రెడ్డి,ఆవుల కురుమూర్తి,యాపర్ల రామిరెడ్డి, గుమ్మడం కురుమన్న, తిన్నాయి పల్లి మహేశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్,మల్లేష్ యాదవ్,సత్యనారాయణ రెడ్డి,సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రు పల్లి హత్య కేసును

# ఛేదించిన మహాదేవ్ పూర్ సర్కిల్ పోలీసులు

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి నవంబర్ 29:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలం లోని చంద్రుపల్లి గ్రామంలో ఈనెల 27 న మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కొమ్మెర గ్రామానికి చెందిన హార్వెస్టర్ యజమాని ముత్యాల శ్రీకాంత్ హత్యకు గురయ్యాడు. ఈ కేసును నమోదు చేసుకున్న పోలీసులు 29 వ తేదీ నిందితులు పొన్నం శివకృష్ణ గౌడ్ కురుమ సాయి కిరణ్ అనే వ్యక్తి లను అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందానాపురం గ్రామానికి చెందిన పొన్నం శివకృష్ణ గౌడ్ అతడు ఇంటర్మీడియట్ వరకు చదువుకొని అదే గ్రామంలో వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు అతనికి ఇద్దరు కుమారులు అతని భార్య వడ్డీ కి డబ్బులు ఇస్తూ ఉండేది ఆమె తమ్ముడు పవన్ యొక్క స్నేహితుడు అయిన ముత్యాల శ్రీకాంత్ అనే వ్యక్తి ఇంస్టాగ్రామ్ లో పరిచయం. శ్రీకాంత్ కి డబ్బులు అవసరం ఉండి పవన్ ని అడగగా అతని అక్క ద్వారా ఒక లక్ష రూపాయలు ఇప్పించాడు. ఈ డబ్బుల విషయమై పవన్ వాళ్ళ అక్క శ్రీకాంత్ కు తరచు ఫోన్ చేసేది పొన్నం శివకృష్ణ గౌడ్ తన భార్య మరియు శ్రీకాంత్ మధ్య ఫోన్ సంభాషణ చూసి వాళ్ళిద్దరిని అపార్థం చేసుకొని హెచ్చరించాడు . అయినా శ్రీకాంత్ వినకుండా మళ్లీ తరచూ ఫోన్ లో



మాట్లాడుతుండేవాడు .ఎంత చెప్పినా పద్ధతి మార్చుకోవడం లేదని అనుమానం పెరిగి ఎలాగైనా శ్రీకాంత్ ను హత్య చేయాలని అనుకున్నాడు. పథకం ప్రకారం పొన్నం శివ కృష్ణ గౌడ్ చిన్ననాటి స్నేహితుడైన ఎండి ఫయాజ్ కురుమ సాయి

## మాలల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం

తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



**షణ్ముఖ వెలుగు సికింద్రాబాద్ ప్రతినిధి నవంబరు 29:** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వాటిపై పునః సమీక్ష జరుపాలని నిరసిస్తూ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సంగతి విదితమే. శుక్రవారం రోజున పాదయాత్ర ఉప్పల్ చేరుకుని ముగిసింది. ఈ సందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పిల్లి సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ మనువాదులు ఆడుతున్న నాటకంలో మాదిగలు పావులుగా మారారని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ మాదిగల విజయం కాదని మనువాదుల కుట్రగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో మాలలు అతి పెద్ద రెండో సామాజిక వర్గమని తెలిపారు. అసత్య ఆరోపణలతో మాలల అస్తిత్వాన్ని దెబ్బ తీయలేరని హెచ్చరించారు. నవంబరు 1 న జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకై సామాజిక ఉద్యమాలు నిర్మిస్తామని చెప్పారు. మాలలు ఆత్మగౌరవానికి ప్రతీక అని వివరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర నాయకులు చిప్పల నర్సింగ్ రావు, చంద్రశేఖర్,నీరుడు అంజన్ కుమార్,ఉప్పల్ మాల సంఘాల ప్రతినిధులు మాస శేఖర్, బింగి శ్రీనివాస్, తుమ్మల సందీప్ భూషణ్, కోంద్ర లింగ స్వామి పురుషోత్తం రామచంద్రం శ్రీనివాస్, నీరుడు రాంబాబు, నవీన్,ఈశ్వర్,సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

# నిర్వహించిన మేడిపల్లి పోలీసులు






**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 29:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల హైస్కూల్ లో మేడిపల్లి పోలీస్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన మల్కాజ్ గిరి డివిజన్ ఏసీపీ చక్రపాణి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ పాటించాలని, భావి భారత భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉందని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకుని మంచిగా కష్టపడి చదవాలని, ఉపాధ్యాయులను గౌరవించాలని, వారు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలని, తప్పు చేస్తే దండన తప్పదని, ఎట్టి పరిస్థితుల్లో నేరాలలో(క్రైం లో) ఇన్వాల్వ్ కాకూడదని, చెడు పనులు చేయకూడదని విద్యార్థులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఇన్ స్పెక్టర్ మేడిపల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్,మత్తు పానీయాలు జోలికి వెళ్లకూడదని, మంచిగా చదువుకోవాలని పుట్టిన గ్రామానికి, తల్లిదండ్రులకు అందరికీ మంచి పేరు తేవాలని,సమాజంలో మంచి ఉన్నత స్థానంలో పేరు పొందాలని, సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యను, భోజన సదుపాయాలను, పరిసరాలను మెనూ ను పరిశీలించి ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ బిఆర్ఎస్ రెండూ ఒకటే

- తెరచాటు రాజకీయాలకు వారికి పెట్టింది పేరు
- మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ, మండల నాయకులు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 29:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంపై అనవసరపు విమర్శలు, ఆరోపణలు చేస్తున్న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే నని తెరచాటు రాజకీయాలు చేయడంలో వారికి పెట్టింది పేరని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిప్పి రెడ్డి అంజిరెడ్డి, మెట్ పల్లి మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం లేకనే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. ఈ విషయాన్ని బీజేపీ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ, రాష్ట్రాల అభివృద్ధిని పక్కనబెట్టి మత రాజకీయాలను చేయడం మాత్రమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులాలను, మతాలను విడగొట్టే ప్రయత్నం చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అనుగుణంగా పాలనను అందించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైనందునే పార్లమెంటు ఎన్నికల్లో తక్కువ సీట్లకు పరిమితం చేసి ప్రజలు ఝలక్ ఇచ్చారని గుర్తు చేశారు.

ఇక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన బిఆర్ఎస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం ఇవ్వకుండా ఆ పార్టీకి పుట్టగతులు లేకుండా చేసిన విషయం మర్చిపోవద్దని అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పనిచేసిన విషయం ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. కాగా అధికార దాహంతో స్వార్థ రాజకీయాలు చేస్తే ఏ పార్టీకైనా ప్రజల్లో విశ్వాసం ఉండకుండా పోతుందని, ఈ విషయాన్ని బీజేపీ పార్టీ గుర్తుంచుకోవాలని హితవు పలికారు.



తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించి అధికారాన్ని అప్పగించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి అధిష్టానం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీజేపీ పార్టీ నేతలు మతి భ్రమించి అనవసరపు విమర్శలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. జగిత్యాల జిల్లాలో ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయిన ముత్యం పేట చక్కెర కర్మాగారాన్ని నాశనం చేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వమని, అప్పట్లో ఆ ప్రభుత్వం కర్మాగార లే ఆఫ్ ప్రకటించినప్పుడు బీజేపీ నేతలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ముత్యం పేట చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరణ చేయడానికి కసరత్తులు ప్రారంభించిందని, ఈ విషయం తెలుసుకోకుండా బీజేపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, అనవసరపు రాద్ధంతాలకు పోయి బీజేపీ నాయకులు తమ విలువను పోగొట్టుకోవద్దని సలహా ఇచ్చారు.

ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పన్నాల మాధవరెడ్డి, మార్గం గంగాధర్, పార్టీ నాయకులు పిప్పెర రాజేష్, చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి బిస్మిల్లా మస్జిద్ లో తజ్వీదుల్ ఖురాన్ మదర్సాలో హాఫిజ్ ఏ ఖురాన్ హిఫ్జ్ పూర్తి చేసిన ఇద్దరు పిల్లలకు సన్మానం




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి నవంబరు 29:** మదర్సా అర్బియా తజ్విదుల్ ఖురాన్ లో ఇద్దరు విద్యార్థులు అబ్దుల్ అజీజ్, మొహమ్మద్ రిజ్వాన్ ఖురాన్ హిఫ్జ్ (ఖురాన్ ను పూర్తిగా కంఠపాఠం) పూర్తి చేసిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఘన సన్మానం చేశారు మదర్సా ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు అనేకమంది విశిష్ట అతిథులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమంలో మదర్సా ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ అబ్దుల్ హమీద్, ఖరీ మహిముదుల్ హసన్, హఫీజ్ ఖురాన్ చేయడం ఎంతో గొప్ప సాధన అని పేర్కొన్నారు. "ఇది ఒక ఆధ్యాత్మిక ప్రేరణ మాత్రమే కాదు, వారి జీవితానికి అర్థవంతమైన మార్గదర్శకతను అందిస్తుంది" అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మదర్సా సదర్ అబ్దుల్ జావిద్ మార్కేజ్ ఏ ఇంతే జామియా కమిటీ సదర్ ఖుతుబుద్దీన్ మాట్లాడుతూ అల్లా దయవల్ల ఇద్దరు విద్యార్థులు హఫీజ్ ఖురాన్ హిఫ్జ్ అయ్యారని ఇది ఎంతో గొప్ప విషయమని సంతోషం వ్యక్తం చేశారు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తీర్మాయపల్లి ఊర గట్టు పొలాలకు

# వెళ్లే దారి బాట కబ్జా...రైతుల ఆందోళన

నేల తల్లిని నమ్ముకొని కుటుంబాన్ని సాగించే రైతన్నల పొలం దారి మాయం.. మా భూమికి దారేది అంటూ అన్నదాతల ఆవేదన





**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 29**

తమ వ్యవసాయ పొలాలకు పురాతన 100 ఏండ్ల కాలం నుండి ఉన్న బాటను కబ్జా చేశారంటూ రైతులు గ్రామంలో ఆందోళనకు దిగారు. వనపర్తి జిల్లా మదనా పురం మండలం తీర్మాలయాపల్లి గ్రామం ఊర గట్టు దారి తమ పూర్వీకుల కాలం నుండి పంట పొలాలకు వెళ్లే బాటపై అక్రమంగా రోడ్డు ను గుంతలు తవ్వారని,దీనివల్ల వ్యవసాయ పొలాలకు వెళ్లే దారి లేక తాము తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని బాధిత రైతులు సంబంధిత పొలం వద్ద ఆందోళనకు దిగారు. బాటను కబ్జా చేయడం అన్యాయమని, బాటను స్థానిక తహశీల్దార్, మండల సర్వేయర్ సర్వే చేసి 100 బాటే అని నిర్ధారించినా వారు బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురైన బాటను స్వాధీనం చేసుకొని తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు మార్గం చూపించాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు. 70 మంది రైతులకు దాదాపు150 ఎకరాల వరకు వ్యవసాయ భూములున్నాయి. వీరిలో చాలా మందికి ఈ వ్యవసాయ భూములు వారి తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించింది. కొంత భూమిని మాత్రం ఇతరుల వద్ద కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నారు. అయితే.. 10 ఏండ్లుగా వీరు పంట పొలాల్లోకి వెళ్లే దారిని కొందరు పరిసర భూముల రైతులు మూసేశారు. దీంతో రైతులు తమ పొలాల్లోకి వెళ్లి సాగు చేసుకునేందుకు దారిలేక ఇబ్బందులు పడుతున్నారు.

70 ఎకరాల భూమికి దారి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వందేళ్ల నుండి వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు దారి ఉంది. ఈ దారి ద్వారానే 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వ్యవసాయ భూముల్లోకి రైతులు వెళ్లేవారు. కానీ 10 ఏండ్ల నుండి దారి కనుమరుగైంది. తరతరాలుగా తమ కుటుంబాలు నడిచిన దారి ఒక్కసారిగా కనుమరుగవడంతో రైతులు ఆందోళన బాట పట్టారు. తమ భూముల్లోకి వెళ్లనీయకుండా కొందరు అడ్డుకుంటున్నారని అధికారులకు ఫిర్యాదులు చేసినా లాభం లేదని బాట పరిష్కార మాత్రం అవడం లేదని రైతులు వాపోతున్నారు

జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి తమ వ్యవసాయ భూముల్లోకి తాము వెళ్లేందుకు దారి చూపాలని రైతులు వేడుకుంటున్నారు.

## మరణించిన ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకులు

ప్రవీణ్ మృతి పై సమగ్ర విచారణ సిబిఐ ఎంక్వైరీ చేయాలి

ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకులు




**షణ్ముఖ వెలుగు మదనా పురం ప్రతినిధి నవంబరు 29:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం కొన్నూరు గ్రామం ఎస్సీ కాలనీలో మరణించిన ప్రవీణ్ తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను పరామర్శించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి-ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతి సంతాపం ప్రకటించారు. ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ అన్ని విధాలుగా ఎమ్మార్పీఎస్ అండగా ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ప్రవీణ్ అనుమానాస్పదంగా చనిపోయాడని అన్నారు. కానీ విద్యార్థుల మరణాల పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు, విద్యార్థి మృతి పై విచారణ జరిపించి మృతికి కారకులైన అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి కుంటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలని ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్ లు ప్రభుత్వ తరపున 80 లక్షలు ఎక్స్ గ్రే షియా చెల్లించాలని ,ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకం మరియు ఆరు గ్యారెంటీ లు పథకాలు పూర్తి స్థాయిలో ఆ కుటుంబానికి అందే విధంగా చూడాలని మూడు ఎకరాల భూమి ఇవ్వాలని విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ సిబిఐ అధికారులు చేత జరపాలని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని అన్ని రకాలుగా బాధ్యతగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆ సంబంధించిన శాఖ అధికారులు పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్న కేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ వనపర్తి జిల్లా కన్వీనర్ గట్టు స్వామి మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కో కన్వీనర్ అజ్జపాగ మాసన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మదనా పురం మండల ఇన్చార్జి సీనియర్ నాయకులు జామ ప్రభాకర్ శెట్టి విహెచ్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు గోపీనాథ్ విహెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్ మదనా పురం మండల కన్వీనర్ మన్యం మాదిగ

ఎమ్మార్పీఎస్ నాయకులు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు మల్లేష్ గౌడ్ ను సన్మానించిన గౌడ సంఘాల నాయకులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 29:** తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీవైజేఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన బుడిగే మల్లేష్ గౌడ్ ను నర్సంపేట పట్టణంలోని ఎస్ ఆర్ ఒకేషనల్ కాలేజీ లో గౌడ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ బుడిగే మల్లేష్ గౌడ్ జర్నలిజం లో చేస్తున్న సేవలను గుర్తింపుగా జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. గౌడ సంఘాల నాయకులు శాలువా పూల దండలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచారు.

ఈ కార్యక్రమం లో వరంగల్ గోపా జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్ గౌడ పరపతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్ మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్ జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్ జిల్లా కార్యదర్శి రాము గౌడ్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గోపగాని శోభన్ గౌడ్ జిల్లా సలహాదారులు మాచర్ల రమేష్ గౌడ్ సట్ల వీరయ్య గౌడ్ దూపటి సుమన్ గౌడ్ పలువురు జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల అయ్యప్ప మెట్లపై ఫోటో దిగిన 23 మంది పోలీసులకు శిక్ష ఏంటో తెలుసా?

**తిరువనంతపురం:** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో ఉన్న పవిత్రమైన 18 మెట్లపై 23 మంది పోలీసులు గ్రూప్ ఫోటో దిగిన ఘటనలో ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకున్నది. ఆ పోలీసులు తక్షణమే సత్ప్రవర్తన కోసం కఠినమైన శిక్షణ తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఏపీ క్యాంప్‌కు చెందిన పోలీసు ఆఫీసర్లు.. ఇప్పుడు కన్నూర్‌లోని కేఏపీ-4 క్యాంపునకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఆ క్యాంపులో సత్ప్రవర్తన పొందేలా పోలీసులకు కఠిన శిక్షణ ఇవ్వనున్నారు. ఏడీజీపీ ఎస్ శ్రీజిత్ ఆదేశాల మేరకు శిక్షణ కొనసాగనున్నది. క్రమశిక్షణ చర్యల గురించి హైకోర్టుకు తెలియజేశారు. అయ్యప్ప సన్నిధానంలో మెట్లపై నిలుచుని ఫోటో దిగిన పోలీసులు తమ వెనుక భాగాన్ని దేవుడి వైపు ఉంచారు. దీని పట్ల వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో.. 23 మంది ఆఫీసర్లను శిక్షణ కోసం వెనక్కి రప్పించారు. సన్నిధానం స్పెషల్ ఆఫీసర్ నుంచి కూడాఏడీజీపీ రిపోర్టును కోరారు. 18 మెట్లపై పోలీసులు ఫోటోషూట్ చేయడాన్ని విశ్వ హిందూ పరిషత్ విమర్శించింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com